
బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేస్తున్న హోంగార్డు వెల్ఫేర్ ప్రతినిధులు

హోంగార్డ్‌లకు న్యాయం చేయండి

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): హోంశాఖలో 1963 చట్టాన్ని సవరించి దేశవ్యాప్తంగా పనిచేస్తున్న హోంగార్డ్‌ల స్థితిగతులను తెలుసుకుని న్యాయం చేయాలని హోంగార్డ్‌ల వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ చైర్మన్ రాథోడ్, జాతీయ ప్రధానకార్యదర్శి పాకాల రాజశేఖర్, ఉపాధ్యక్షుడు కమలశర్మ బుధవారం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో 30 సంవత్సరాలకు పైగా హోంగార్డులుగా పనిచేస్తున్నా ఇప్పటివరకు పర్మినెంట్, సరైన వేతనం, ప్రమోషన్ లేదన్నారు. బండి సంజయ్ సానుకూలంగా స్పందించారని అసోసియేషన్ వారు తెలిపారు.

అంజన్‌కు టీపీసీసీ చీఫ్ పదవి ఇవ్వాలి

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్‌కు టీపీసీసీ చీఫ్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధానకార్యదర్శి జానకి సుధాకర్ పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం మధ్యాహ్నం ఆయన చిక్కడపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అంజన్ కుమార్ యాదవ్ కష్టకాలంలో పది సంవత్సరాలు పార్టీని అంటిపెట్టుకుని ఉండడమే కాకుండా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారని, ప్రజా సంక్షేమానికి కూడా కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటగోవిందరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్‌లో ట్రాఫిక్ రద్దీ


ట్రాఫిక్‌జామ్ దృశ్యం

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అశోక్‌నగర్‌లో ట్రాఫిక్ రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిక్కడపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద అక్రమపార్కింగ్‌తో వాహనచోదకులు పాదచారులు ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోంది. బుధవారం మధ్యాహ్నం ప్రాగాటూల్స్ వైపు నుంచి ఒకేసారి రెండు ఆర్టీసీ బస్సులు రావడం, వాటి పక్కనే కారు రావడం వల్ల రోడ్డు ఇరుకుగామారి ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. కోచింగ్ సెంటర్లు, బుక్ సెంటర్లు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చినవారు రోడ్డుపై ఇష్టారాజ్యంగా వాహనాలను నిలపడంతో అరగంటపాటు ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. కనీసం ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను అయినా ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీఆంజనేయ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2,05,531 వచ్చింది. బుధవారం ఆలయ సిబ్బంది, భక్తులు 55 రోజుల హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ, ఈవో దేవనాథం పర్యవేక్షణలో లెక్కించారు.

చెట్లునాటి పర్యావరణాన్ని కాపాడాలి : రచనశ్రీ

కవాడిగూడ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ అన్నారు. ప్రధాని మోదీ పిలుపుమేరకు బుధవారం 'మాకే నామ్ ఫర్ ఏక్ పేడ్' కార్యక్రమంలో భాగంగా తల్లిపేరుమీద బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ గంటా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బండ మైసమ్మనగర్‌లోని కోదండరామస్వామి దేవాలయంలో కార్పొరేటర్ రచనశ్రీ గంట శ్రీనివాస్ తల్లి గంటా సుగుణమ్మతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు సంతృప్తి ఇస్తాయి

చిక్కడపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాలు సంతృప్తినిస్తాయని బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠా జైసింహ అన్నారు. గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ కవేలిగ్రౌండ్‌లో వున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేష్, నాయకులు నరేష్, సత్యనారాయణ, పాశం రవి, గడ్డమీది శ్రీనివాస్, వజ్రాల సరస్వతి, సుజాత పాల్గొన్నారు.


గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు తదితరులు

గుర్రం జాషువాకు నివాళి

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నవయుగ కవి చక్రవర్తి, కవికోకిల గుర్రం జాషువా వర్ధంతిని తెలంగాణ ప్రజాసాంస్కృతిక వేదిక, తెలంగాణ సాహితీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాసాంస్కృతిక వేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, గౌరవఅధ్యక్షుడు రాములు ముఖ్యఅతిథులుగా హాజరై గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాయకుడు మాష్టార్జీ, అనంతోజు మోహనకృష్ణ, తంగిరాల చక్రవర్తి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

● కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లిలోని కేవీపీఎస్ రాష్ట్ర కార్యాలయంలో గుర్రం జాషువా వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్రకార్యదర్శి టి.నాగరాజు హాజరై గుర్రం జాషువా చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆర్టీసీలో ప్రమాదాలను నివారించాలి : వరప్రసాద్

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో ప్రమాదాల నివారణకు డ్రైవర్లు కృషి చేయాలని ఆర్టీసీ హైదరాబాద్ రీజనల్ మేనేజర్ వరప్రసాద్ సూచించారు. బుధవారం ముషీరాబాద్ ఆర్టీసీ డిపోలో మేనేజర్ కిషన్‌రావు ఆధ్వర్యంలో ఆర్టీసీ ప్రమాదరహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్ మాట్లాడొద్దన్నారు. సమావేశంలో ఖైరతాబాద్ ఆర్టీవో పురుషోత్తమ్‌రెడ్డి, డ్రైవర్లకు డ్రైవింగ్ మెళకువలను సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు కల్యాణి, చందర్, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల ఇలవేల్పు మహాకాళి అమ్మవారు


నింబోలి అడ్డాలోని మహాకాళి అమ్మవారు

బర్కత్‌పుర, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ డివిజన్ నింబోలి అడ్డలోని మహాకాళి అమ్మవారు భక్తుల ఇలవేల్పు. ఈ దేవాలయానికి 243 ఏళ్ల చరిత్ర ఉంది. కోరిన కోరికలు తీర్చే ఈ అమ్మవారి బోనాలను ఈ నెల 28, 29 తేదీలలో వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

రెండు శతాబ్దాల క్రితం ఈప్రాంత ప్రజలు అంటువ్యాధులతో బాధపడుతున్న సమయంలో వాటి బారి నుంచి రక్షించాలని కోరుతూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. అంటువ్యాధులు తగ్గిపోవడంతో నాటి నుంచి బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. పటేల్‌జంగులుగౌడ్ వంశీయుడు, మునిమనవడు రాజేందర్‌పటేల్‌గౌడ్ ఆధ్వర్యంలో మహాకాళి ఆలయంలో ప్రతి సంవత్సరం బోనాల ఉత్సవాలు జరుగుతాయి. కాచిగూడతోపాటు బర్కత్ పుర, ఇసామియాబజార్, గోల్నాక, అంబర్‌పేట తదితర ప్రాంతాల భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు.

28, 29వ తేదీల్లో బోనాల ఉత్సవాలు

ఈనెల 28, 29వ తేదీల్లో బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త రాజేందర్ పటేల్‌గౌడ్ తెలిపారు. ఈ నెల 27న సాయంత్రం 6 గంటలకు ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఇసామియాబజార్‌లోని రాంరాజ్‌మందిరం నుంచి ఘటాలు ఊరేగింపుగా నింబోలి అడ్డాలోని మహాకాళి ఆలయానికి చేరుకుంటాయని వెల్లడించారు. ఈనెల 28న తెల్లవారుజామున 4 గంటల నుంచే బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయని, రాత్రి 12 గంటల వరకు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈనెల 29న మధ్యాహ్నం 2 గంటలకు పచ్చికుండ కార్యక్రమం, బలిగంప ఉంటుందన్నారు. రంగం, వివిధ బస్తీల నుంచి ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ ఉత్సవాల్లో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ ఎంపీలు డాక్టర్ కె.లక్ష్మణ్, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే.అరుణ, అరవింద్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే వెంకటేష్, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతమ్‌రావు, మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్, కార్పొరేటర్లు కన్నె ఉమాదేవి, వై.అమృత, పద్మావెంకటరెడ్డి, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొంటారని రాజేందర్‌పటేల్ గౌడ్ తెలిపారు.

ఘటానికి ప్రత్యేక పూజలు

గోల్నాక: అంబర్‌పేట మహాకాళి అమ్మవారి ఘట్టం బుధవారం గోల్నాక డివిజన్‌లోని జైస్వాల్‌గార్డెన్ కాలనీలోకి విచ్చేసిన సందర్భంగా కాలనీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌ముదిరాజ్, పుష్పలత దంపతులు కుటుంబ సమేతంగా స్వాగతం పలికారు. అమ్మవారి ఘట్టానికి ఒడిబియ్యం, సాకను పెట్టి ప్రత్యేకపూజలు నిర్వహించారు.


అమ్మవారి ఘటానికి పూజలు

అధికారులు సమష్టిగా పనిచేయాలి : కార్పొరేటర్

చిక్కడపల్లి: బోనాల పండుగ సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమష్టిగా పనిచేయాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ పేర్కొన్నారు. బోనాల పండుగకు అన్ని శాఖల అధికారులతో పండుగ నిర్వహణ సమీక్ష బుధవారం జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ నిర్వహించారు. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, పారిశుధ్య, ఎంటమాలజీ, హార్టికల్చర్, ఎలక్ట్రికల్, స్ట్రీట్‌లైట్స్, జలమండలి, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసు విభాగం, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కార్పొరేటర్ మాట్లాడారు. ఈనెల 27, 28 తేదీల్లో బోనాల జాతర ఉంటుందని, డివిజన్‌లో ఉన్న అన్ని అమ్మవార్ల దేవాలయాల వద్ద అధికారులు, సిబ్బంది బాధ్యతగా పని చేయాలని కోరారు.

రోహిణ్‌రెడ్డికి ఆహ్వానం

రాంనగర్: ఈ నెల 28, 29వ తేదీలలో బాగ్అంబర్‌పేట డివిజన్‌లోని బతుకమ్మకుంట శ్రీమైసమ్మ ఆలయంలో జరిగే బోనాలకు రావాలని ఆలయ కమిటీవారు కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డిని బుధవారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కోట్ల. శివకుమార్, సభ్యులు గౌరీశంకర్, నరేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం


ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న ఆలయ ప్రతినిధులు

నల్లకుంట: ఈనెల 28న నిర్వహించే అంబర్‌పేట శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు రావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను ఆయన నివాసంలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ముఖ్య సలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పి.జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై. శంకర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, కోశాధికారి గండం శ్రీధర్‌గౌడ్, జాయింట్ సెక్రటరీ చెంగలి సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమకొండ కిషోర్, పంజాల వెంకటేష్‌గౌడ్, సునీల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'సింహవాహిని' కి టీడీపీ నేతలు రావాలని..

పాతబస్తీలోని అక్కన్న మాదన్న దేవాలయం సింహవాహిని అమ్మవారి బోనాల వేడుకలకు హాజరు కావాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్ పి.సాయిబాబాను ఆలయ కమిటీ కార్యదర్శి జోగిందర్‌సింగ్ ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం దోమలగూడలోని టీడీపీ కార్యాలయంలో ఆయనకు ఆహ్వాన పత్రం అందజేశారు. టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి పి.బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు సి.ప్రకాష్ తదితరులు వెంట ఉన్నారు. **- రాంనగర్, ఆంధ్రజ్యోతి**

చట్టవిరుద్ధ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ నేతలు

నల్లకుంట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, సుభాన్‌పురం ప్రాంతంలో చట్టవిరుద్ధంగా వెంచర్లు వేసి ప్లాట్‌లను విక్రయించి, అక్రమంగా కోట్ల రూపాయలను ఆర్జిస్తూ ఇన్‌కమ్‌టాక్స్ చెల్లింపులో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ నేతలు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు గణేష్‌తో కలిసి నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ ఏపీ, తెలంగాణ అధ్యక్షుడు సాయితేజ కొండిశెట్టి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రిషిక మాట్లాడారు. మహేశ్వరం మండలం సుభాన్‌పూర్‌లో కొందరు అక్రమంగా లేఅవుట్ చేసి ప్లాట్లను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రేరా అప్రూవ్ లేకుండా వెంచర్లు వేసి ఒకే స్థలాన్ని ఇద్దరు, ముగ్గుర్గురు వ్యక్తులకు అగ్రిమెంట్ చేస్తున్నారని, రిజిస్టర్ చేయకుండా అమాయకుల వద్ద నుంచి అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక మోసాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

పేదవిద్యార్థులను ఆదుకోవాలి : జైసింహ

ముషీరాబాద్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పేదవిద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ ముందుకువచ్చి తమవంతు సహాయ సహకారాలు అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ముఠా జైసింహ అన్నారు. బుధవారం ముషీరాబాద్‌లోని రెయిన్‌బో అనాథాశ్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నాదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ముఠా జైసింహ విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెయిన్‌బో అనాథాశ్రమానికి కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ ప్రధానకార్యదర్శి ఆకుల అరుణ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డి.శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, శ్రీధర్‌చారి, ఎయిటెర్ రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఆషిర్‌ఖానా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడుమహ్మద్‌అలీ, ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, డివిజన్‌మైనార్టీ కమిటీ అధ్యక్షుడు మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

27న సామాజిక చలనం - ప్రజాస్వామిక ప్రతిస్పందన పుస్తకాల ఆవిష్కరణ సభ

బర్కత్‌పుర, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 27న సామాజిక చలనం - ప్రజాస్వామిక ప్రతిస్పందన ఆరు పుస్తకాల ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నట్లు వేదిక కన్వీనర్ ఎం.రాఘవాచారి తెలిపారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక చలనంలో ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆలోచనలు - ఆరు పుస్తకాల పరిచయం, ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు డాక్టర్ కె.శ్రీనివాస్, వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ, డాక్టర్ వనమాల, ప్రొఫెసర్ జి.హరగోపాల్ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఆవిష్కరణ సభకు రాజేంద్రబాబు అధ్యక్షత వహిస్తారని కేసీ.వెంకటేశ్వర్లు, పి.స్వామి తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

వైభవంగా వరాల పోచమ్మ కల్యాణోత్సవం

చిక్కడపల్లి, జూలై 12 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ ఆర్టీసీక్రాస్‌రోడ్ జవహర్‌నగర్‌లోని శ్రీవరాల పోచమ్మ అమ్మవారి కల్యాణోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, రాకేష్ తదితరులు ప్రత్యేకపూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం నిర్వాహకులు కనకరాజు, నిరంజన్, శ్రీరాములు, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

స్మితాసబర్వాల్‌ను అరెస్ట్ చేయాలి


జాయింట్ సీపీ పరిమళకు ఫిర్యాదు చేస్తున్న సంఘం నేతలు

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని హైదరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ పరిమళకు బుధవారం కమిషనర్ కార్యాలయంలో అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన ఆమెను సస్పెండ్ చేయాలన్నారు. ఆమెపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగల్ శ్రీనివాస్, దయామణి, మాధవి, డేవిడ్, మహేందర్ పాల్గొన్నారు.

మేదరబస్తీలో కలుషిత నీరు సరఫరా

సమస్యను పరిష్కరించాలని బస్తీవాసుల నిరసన


నిరసన తెలుపుతున్న బస్తీవాసులు

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ జలమండలి పరిధిలోని రాంనగర్‌లోని మేదరబస్తీలో కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలని బస్తీవాసులు బుధవారం కలుషితనీటికి కారణమైన జంక్షన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. నల్లాల్లో సరఫరా అవుతున్న కలుషితనీటిని చూపిస్తూ వీటిని తాగి రోగాలబారిన పడుతున్నామని వాపోయారు. ఈ సందర్భంగా బస్తీ నాయకులు రేషం మల్లేష్, నర్సింగ్‌రావు, గోపాల్, సత్యనారాయణ, మహిళలు రాములమ్మ, మాలతి, విజయలక్ష్మి, పోచమ్మ, వాణి, లత తదితరులు మాట్లాడారు. మేదరబస్తీలో నెలరోజులకు పైగా నల్లాల్లో కలుషిత నీరు సరఫరా అవుతోందన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని జలమండలి చిలకలగూడ రిజర్వాయర్ డీజీఎం మోహన్‌రావుకు, మేనేజర్ శివకృష్ణకు, ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. కలుషితనీరు సరఫరా అవుతున్న ప్రాంతంలో కొంత భాగం ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, మరికొంత భాగం రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి పరిధిలోకి వస్తుందన్నారు. దీంతో ఈ ఏరియా తమదికాదంటే తమది కాదంటూ ఎవరికి వారు దాటవేస్తున్నారని వాపోయారు. కలుషిత నీటితోపాటు కొద్ది రోజులుగా కురుస్తున్న ముసురు వల్ల చాలా మంది చిన్నారులు, వృద్ధులకు జ్వరాలు వచ్చాయని వాపోయారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

కేంద్ర బడ్జెట్‌లో దేశాభివృద్ధికి పెద్దపీట


బర్కత్‌పుర చౌరస్తా వద్ద మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డాక్టర్ గౌతమ్‌రావు తదితరులు

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ దేశాభివృద్ధి, ప్రజాసంక్షేమం, ఉద్యోగ, ఉపాధి కల్పనకు పెద్దపీట వేసిందని బీజేపీ సెంట్రల్ జిల్లా ప్రధానకార్యదర్శి సి.కృష్ణగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు బీజేపీ బాగ్అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు చుక్క జగన్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బుధవారం డీడీ కాలనీ వాటర్‌వర్క్స్ చౌరస్తాలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

● **అంబర్‌పేట:** అంబర్‌పేట పటేల్‌నగర్ చౌరస్తాలో ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ నేతలు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు గౌతమ్‌రావు, ఆనంద్‌గౌడ్, నాగభూషణంచారి, మైలారం రాజు, వెంకటస్వామిగౌడ్, యశ్వంత్, కృష్ణముదిరాజ్, మాణిక్ ప్రభు ముదిరాజ్, ఎస్.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● **బర్కత్‌పుర:** కేంద్ర బడ్జెట్ దేశ ప్రజల ఆమోదితం అని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అన్నారు. బర్కత్‌పుర చమాన్ వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, నాయకులు కన్నె రమేష్‌యాదవ్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, ఎక్కాల కన్నా, సుభాష్‌పటేల్, అరవింద్, క్షీరసాగర్, శ్యామ్‌రాజ్, ఎస్ఎస్.రామ్, కృష్ణకుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.



నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో ప్రజలకు స్వీట్లు తినిపిస్తున్న కార్పొరేటర్ యాకర అమృత, బీజేపీ నేతలు తదితరులు

● **నల్లకుంట:** కేంద్ర బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా ఉందని నల్లకుంట కార్పొరేటర్ యాకర అమృత అన్నారు. ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో వాహనదారులు, పాదచారులకు కార్పొరేటర్ అమృత స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, అంబర్‌పేట నియోజకవర్గ కన్వీనర్ ఎం.శ్యామ్‌రాజ్‌ముదిరాజ్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎం.మధుసూదన్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ

మహిళలకు బాసటగా పీవోడబ్ల్యూ : ఝాన్సీ

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మహిళా సమస్యలపై ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) బహుముఖ పోరాటాలు చేస్తూ మహిళలకు బాసటగా నిలుస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ అన్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పీవోడబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ మహాసభలు జిల్లా అధ్యక్షురాలు జి.అనసూయ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో ఝాన్సీ మాట్లాడుతూ మహిళలపై అనేక రూపాలలో జరుగుతున్న దోపిడీ, వివక్ష, వేధింపులు, అణచివేత, భౌతిక, సామాజిక దాడులను అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు గౌరీ, విశ్రాంత ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం కార్యదర్శి కమల, పీవోడబ్ల్యూ నగర కార్యదర్శి కావేరి, నాయకురాలు సంతోష, పుష్ప, నవ్య, సుజాత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.


అవార్డులను బహూకరిస్తున్న బీర్ల ఐలయ్య

ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయం

చిక్కడపల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి): చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయమని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శ్రీసిద్ధివినాయక డ్యాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారుల నృత్యప్రదర్శన, పలువురు ప్రముఖులకు, చిన్నారులకు అవార్డుల ప్రదానసభ బుధవారం రాత్రి త్యాగరాయ గానసభలో జరిగింది. సినీనటుడు, మా ఈసీ సభ్యులు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గానసభ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం పక్షాన సహకరించేందుకు కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అవార్డులు బహూకరించారు. సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, కల్పనారెడ్డి, అనురాధ, రేఖ, విజయ్, వంశీ, లక్ష్మి, భారతి, సుజాత, వైష్ణవి, స్రామాట్ గోల్డ్‌మ్యాన్ పాల్గొన్నారు.

మూడు రాష్ట్రాలకే కేంద్ర బడ్జెట్ : కాంగ్రెస్

చిక్కడపల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి): బిహార్, ఆంధ్రప్రదేశ్, అస్సాం రాష్ట్రాలకు మాత్రమే కేంద్రబడ్జెట్‌లో అధిక కేటాయింపులు సరికాదని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ అన్నారు. ఈ మూడు రాష్ట్రాల ఎంపీల మద్దతుతోనే కేంద్రం ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం నడుస్తుందని, ఇతర రాష్ట్రాల పట్ల వివక్ష చూపారన్నారు. బడ్జెట్‌లో మహిళల సంక్షేమం గురించి మాటమాత్రంగా కూడా లేకపోవడం శోచనీయమన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు, తెలంగాణకు తీరని అన్యాయం

నైతిక బాధ్యత వహిస్తూ కిషన్‌రెడ్డి రాజీనామా చేయాలి : బీసీ సంఘాల నేతలు


అభివాదం చేస్తున్న బీసీ సంఘాల నేతలు

బర్కత్‌పుర, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు, తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘాల నేతలు ఆరోపించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌ను సవరించి బీసీల సంక్షేమానికి రూ.25 లక్షల కోట్లు కేటాయించాలని వారు కోరారు. బుధవారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణలు మాట్లాడారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశంలో 80 కోట్ల జనాభా ఉన్న బీసీలకు కేవలం రూ.3,300 కోట్లను కేటాయించడం అత్యంత దుర్మార్గమన్నారు. బీసీల సంక్షేమంపై మోదీ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో ఈ నిధుల కేటాయింపు నిదర్శనమని ఆరోపించారు. ఏపీ రాష్ట్రానికి రూ.50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించారని, తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం అత్యంత దారుణమన్నారు. ప్రాణహిత, చేవెళ్ల, కాళేశ్వరం ప్రాజెక్టులకు నిధుల కేటాయింపును పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. ప్రపంచ ఐటీ, ఫార్మసీ హబ్‌గా పేరొందిన హైదరాబాద్‌ను కూడా పట్టించుకోలేదన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్, బీసీ సంఘం నేతలు బి.మల్లేష్‌యాదవ్, కోలా జనార్దన్, నీల వెంకటేష్, నంద గోపాల్, వేముల రామకృష్ణ, జిల్లపల్లి అంజి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

రాంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు నిధుల కేటాయింపులో మోదీ తీరని అన్యాయం చేశారని బీసీ రాజ్యాధికార సమితి చైర్మన్ దాసు సురేష్ ఆరోపించారు. వెంటనే కేంద్రంలో బీసీ సంక్షేమం కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సంఘం కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ - బీసీల సంక్షేమంపై ప్రకటించిన నిధులపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 48.20 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించలేదని ఆరోపించారు. బీసీలకు బడ్జెట్‌లో జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో ప్రశ్నించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సామాజికవేత్త నారగోని, సంఘం నాయకులు శ్రీమాన్, మారేపల్లి లక్ష్మణ్, కౌశిక అనికేష్, బిల్ల దీపిక, స్వప్న, విజయకుమారి, మహిపాల్‌యాదవ్, శంకర్‌నేత, శేఖర్‌గౌడ్, వెంకటస్వామి, మహేష్‌కుమార్, అశోక్, భూమనాథం తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ రాజ్యాధికార సమితి చైర్మన్ దాసు సురేష్ తదితరులు